విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడ్డుకుంటాం

– వామపక్ష కార్మిక సంఘాల సదస్సు హెచ్చరిక

విశాలాంధ్ర – గాజువాక: కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని వామపక్ష కార్మిక సంఘాల సదస్సు హెచ్చరించింది. సోమవారం గాజువాక లయన్స్ క్లబ్‌లో వామపక్ష కార్మిక సంఘాల సదస్సు సిజెఎస్ అచ్యుతరావు ఆర్‌కేఎస్‌వీ కుమార్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో జీవీఎంసీ సీపీఐ ఫ్లోర్ లీడర్, 72వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో దేశం పూర్తిగా అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసిందని ఆక్షేపించారు. ప్రైవేటీకరణలో భాగంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మాలని ప్రకటించిందని ఇది దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో మహా ధర్నాను నిర్వహిస్తున్నామని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పోరాటాల ద్వారా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. స్టీల్ సీఐటీయూ గౌరవ అధ్యక్షులు జె.అయోధ్య రామ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడి ప్రజలను, కార్మిక వర్గానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సదస్సులో ఐఎఫ్‌టీయూ నాయకులు కె.మల్లయ్య, కె.ఎం.శ్రీనివాస్, శంకర్రావు, భద్రం, రాము నాయుడు, నాని బాబు, విల్లా రామ్మోహన్ కుమార్, కసిరెడ్డి సత్యనారాయణ, కె.రాజ బాబు, బూసి వెంకటరావు, జె.రామకృష్ణ, తాండ్ర కనకరాజు, ఎం.మన్మధరావు, జి. ఆనంద్, రహీమాన్, కె.సత్యాంజనేయ, వామనమూర్తి, కెంగువ అచ్చుత రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

విశాలాంధ్ర – కే.కోటపాడు: గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయా లని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠన అభిలాషను పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి 2 డివిడి ప్రసాద్ అన్నారు. కె.కోటపాడు, చౌడువాడ శాఖా గ్రంథాలయాల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి గ్రంథాలయ అధికారులు సౌమ్య వివరించారు. చివరి రోజున విద్యార్థులకు చిత్రలేఖనం , వ్యాసరచన , వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. చౌడువాడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని పద్మావతి ఆధ్వర్యంలో ముగింపుత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమంలో చౌడువాడ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అప్పారావు, కే కోటపాడు హైస్కూల్ ఉపాధ్యాయులు మండల మురళీకృష్ణ, ఏవీ రమణమ్మ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: సెయింట్ ఆన్స్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయాధికారి జి.శిరీష నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై సెమినార్లను, వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పోటీలలోని విజేతలకు సోమవారం బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. యాజమాన్య ప్రతినిధి సిస్టర్ జానీస్, కళాశాల గ్రంథాలయ కమిటీ సభ్యురాలు వై.అనసూయదేవి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

పెదగంట్యాడ: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాస్, నడుపూరు హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీను, అద్దంకి రాఘవచార్యులు సాహిత్య సుధ హాజరయ్యారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, పాఠకులు సురేష్, మహేష్, రాకేష్, వేణు, దేవి, గ్రంథాలయాధికారి వి.వి.రమణ పాల్గొన్నారు.

నక్కపల్లి: గత వారంరోజులుగా మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌లో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. సహాయ ప్రధానో పాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఇతర ఉపాధ్యాయులు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సోమవారం స్థానిక ఈవో ఆర్డీ సత్యనారాయణ, విశ్రాంత గ్రంథాలయాధికారి ఎ.వి.వి.ఎస్.ఎస్ ఎన్.మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ప్రముఖుల చేతులమీదుగా విలువైన బహుమతులు అందజేశారు. సత్య నారాయణ, మూర్తి, విశ్రాంత ఉపాధ్యాయుడు బి.లక్ష్మణరావు, కుమారిలను చిరుజ్ఞాపికలతో సత్కరించారు. ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణరావు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కుమారి, రమేష్ బాబు, చిన్నారావు, శ్రీదేవి, గ్రామ పెద్దలు షేక్ హుస్సేన్, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

మల్కాపురం: యువత ప్రతి రోజు కనీసం ఒక గంట అయినా గ్రంథాలయాలకు వెళ్లి గ్రంథ పఠనం చేయాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి. వి.ఆర్. నాయుడు (గణ బాబు) అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయాలకు వెళ్లడం వల్ల విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, సెయింట్ ఆన్స్ యాజమాన్య ప్రతినిధి సిస్టర్ జానిస్, ములగాడ మండల విద్యాధికారులు త్రినాధ్, వెంకట్రావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి, గ్రంథాలయ కమిటీ సభ్యులు కె.సత్తి రాజు, జి.కె.వి.రాజు, బి. సత్యానందం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

కోలాటం బృందానికి చీరలు వితరణ

విశాలాంధ్ర – పరవాడ: పెదముషిడివాడ ఉప సర్పంచ్ అలమండ వెంకటలక్ష్మి తనయుడు సచివాలయం కన్వీనర్ అలమండ నారాయణరావు మరో సారి మానవత్వం చాటుకున్నాడు. అదే పంచాయితీ పరిధి గండివానిపాలెం గ్రామానికి చెందిన శ్రీ నూకాంబిక కోలాటం బృందానికి చీరలు వితరణ చేసారు. తన సొంత ఖర్చుతో సమకూర్చిన 20 చీరలను బృంద సభ్యులకు ఆయన సోమవారం అందజేసారు. ఈ సందర్భంగా నారాయణరావు సేవలను పలువురు కొనియాడారు. ముఖ్యంగా కళాకారులను ప్రోత్సహించడంలో నారాయణరావు ఎప్పుడూ ముందు ఉంటారని పేర్కొన్నారు. వయసులో చిన్నవాడైనా సేవాగుణంలో ఎంతో గొప్పవాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోనేటి నాగేష్, సిరిమల్ల జగదీశ్వరరావు, అలమండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర – పద్మనాభం: పద్మనాభం మండలం తునవలస పంచాయతీ జగనన్న కాలనీ దగ్గర ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులతో సుమారు 40 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్, రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం తుని వలస గ్రామంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరై ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, బంగారప్పుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, సంబందిత శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూడిమడక తీరంలో శివునికి పూజలు



విశాలాంధ్ర – అచ్యుతాపురం: మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక శివారు కొండపాలెంలో కళ్యాణ మండపం దగ్గర వెలసిన స్వయంభు శివునికి భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం తొలి సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుండి భక్తులు, అయ్యప్ప స్వాములు స్వయంభూ శివునిని దర్శించుకుని పూజలు మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

విజయవాడలో ధర్నాను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం: దేశవ్యాప్తంగా ఉన్న అఖిలపక్ష కార్మిక, కర్షక (రైతు) సంఘాల పిలుపు మేరకు ఈనెల 27, 28వ తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరుప తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఉక్కు పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఉక్కునగరం ఏఐటీయూసీ ఆఫీసులో యు.రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక వర్గంపై, రైతులకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దగాను దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం రాష్ట్రాలలో వాటి వాటి రాజధానులలో ఈ మహాపడావ్ (మహాధర్నా)ను నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు మన రాష్ట్రంలో తలపెట్టిన ఈ కార్యక్రమంలో వైజాగ్ స్టీల్ నుండి అధిక సంఖ్యలో హాజరై కేంద్రంపై వ్యతిరేకత తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, జె.అయోధ్యారాం, పోరాట కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర – గొలుగొండ: నర్సీపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ జన్మదిన వేడుకలను గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమాశంకర్ గణేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కొండ తల్లి, ఎంపీటీసీ మామిడి కృష్ణ, సచివాలయ కన్వీనర్ లగుడు ప్రకాష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి.శివ సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప అంబలం పూజ

విశాలాంధ్ర – కశింకోట: కశింకోట గ్రామంలోని కన్నుల పండువగా అయ్యప్ప స్వామి వారి అంబలం పూజ నిర్వహించారు. 18 కన్నెస్వాముల ఆశ్రమం నిర్వహణ వేగి రామకోటేశ్వరరావు గురుస్వామి తన సొంత భారంతో అయ్యప్ప దర్శనాన్ని సాధ్యం కాదు అనుకున్న వారికి సైతం సాధ్యం చేస్తున్నారు. కసింకోట పరిసర ప్రాంతాల 18 మంది గురుస్వాములకు ఘనంగా సత్కారాలను ఆశ్రమ కన్నె స్వాములు అధ్యక్షతన 32వ పదునెట్టాంబడి అధిరోహిస్తున్న వేగి రామకోటి గురు స్వామికి ఘనంగా జ్ఞాపికతో సత్కరించారు. కల్లపల్లి రాజారావు, వేగిరామరాజు, పువ్వల శ్రీను, వేగి వెంకటరావు, వీర్రాజు, సుధాకర్, గల్లా కొండలరావు, బిసెట్టి ఆనంద్ కుమార్, సూరిశెట్టి నాగేశ్వరావు, గురుమూర్తి, శరగడం సుబ్బారావు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సముద్ర తీరంలో భద్రతపై బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర – పాయకరావుపేట: కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు సముద్రంలో స్నానం చేసేందుకు తరలి వస్తున్న నేపథ్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పెంటకోట మెరైన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రేవుపోలవరం, పెంటకోట, బంగారమ్మపేట, రాజానగరం, వెంకటనగరం, రత్నయ్యంపేట, కొర్లయ్యపేట తదితర సముద్ర తీరాల్లో 25 భద్రత బోర్డులు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మెరైన్ సిఐ బి.నారీమణి, ఎస్సైలు రమణ, రత్నశేఖర్, ఎఎస్ఐ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర – యస్.రాయవరం: కార్తీక సోమవారం కావడంతో మండలంలో పలు గ్రామాల్లో భక్తులు ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. యస్.రాయవరం బుర్రేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు.

జగన్ చేసిన మేలును వివరిద్దాం

విశాలాంధ్ర – జి.మాడుగుల: గిరిజనులకు జగన్మోహన్ రెడ్డి చేసిన మేలును ప్రతి ఇంట వివరించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జననేత జగన్‌ను గెలిపించుకునేలా కృషి చేద్దామని వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం బీరం సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు మత్స్య కొండబాబు, సచివాలయం కన్వీనర్ వెంకటరమణ, ఎంపీటీసీ చిన్నారావు, సీనియర్ నాయకులు శ్రీను, గోపాల్, వరహాలనాయుడు, నర్సిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులైన కుటుంబానికి నష్టపరిహారం ప్రకటించాలి

విశాలాంధ్ర – చింతపల్లి:- ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలలో పూరింటితో పాటు, సజీవ దహనమైన చిన్నారి గేమ్మెల నిత్య (7) కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో సజీవ దహనమైన చిన్నారి నిత్య కుటుంబాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆమె పరామర్శించారు. 10 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు గంగరాజు, లక్ష్మి, భీమన్న, తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ గ్యారేజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఈయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి

విశాలాంధ్ర – విశాఖ: ఆర్టీసీ గ్యారేజ్‌లలో ఉద్యోగులకు సరైన స్పేర్ పార్ట్‌లు సరఫరా చేయకుండా, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కనీసం టూల్సు కూడా సరఫరా చేయకుండా బస్సులు ఆగిపోతే గ్యారేజ్ సిబ్బందిని, సూపర్ వైజర్లను బాధ్యులను చేయడం అన్యాయమని ఈయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి విమర్శించారు. విశాఖపట్నంలోని వాల్తేరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సోమ వారం స్టేట్ మెయింటెనెన్సు కమిటి మెంబర్ డి.శ్రీనివాసరావు అధ్యక్షతన విజయనగరం జోన్ గ్యారేజ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు ఏర్పాటు నిర్వహించారు. ఈ సదస్సులో 19 డిపోల నుంచి గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు నాయ కులు, కార్య కర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను రాష్ట్ర కమిటీ చొరవ తీసుకొని ఎండీ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. విజయనగరం జోన్ జోనల్ కార్యదర్శి బాసూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్యారేజ్ కార్మికుల సమస్యలపై విజయనగరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు మెమోరాండం ఇస్తామని తెలిపారు. ఈ సమా వేశంలో రాష్ట్ర నాయకులు సిహెచ్.వెంకట రావు, ఎస్.వి.రామారావు, పి.నానాజీ, జోన్ల అధ్యక్షులు కేజే శుభాకర్, జోనల్ కార్యదర్శి బాసూరి కృష్ణమూర్తి, జోనల్ కోశాధికారి జి.తాతాలు, విశాఖ జిల్లా నాయకులు కె.ఎస్.ఎస్.మూర్తి, కె.శ్రీనివాస రావు, అనకాపల్లి జిల్లా నాయకులు మూర్తి, మన్యం జిల్లా నాయకులు సుందర్రావు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు, పాల్గొన్నారు.

సెల్ టవర్‌ను నిర్మించొద్దు

విశాలాంధ్ర – రావికమతం: అనారోగ్యానికి కారణమైన సెల్ టవర్‌ను నిర్మించే ప్రతిపాదన విరమించుకోవాలని పొర్లుపాలెం గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గోకివాడ రమణ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శివలంక కొండలరావు మాట్లాడుతూ మండలంలో తట్టబంద పంచాయతీ పొర్లుపాలెం గ్రామంలో నేటి వరకు ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు కాలేదన్నారు. అంగన్వాడి, పాఠశాల, సామాజిక భవనం, రక్షిత మంచినీటి పథకం, మినీ గ్రంథాలయం, ప్రాథమిక ఉపకేంద్రం మంజూరు చేయాలని గత కొంత కాలంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. వీటి కోసం కేటాయించిన స్థలంలో గ్రామస్తుల అభ్యంతరాలకు వ్యతిరేకంగా బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి తహశీల్దార్ ప్రతిపాదించడంపై ఆయన ఆగ్రహ వ్యక్తం చేశారు. తక్షణం సెల్ టవర్ నిర్మాణ ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ సర్వే నంబరు 39లో రెండు స్థలాలు ఖాళీగా ఉన్నందున సెల్ టవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జోగురాజు, వార్డు మెంబర్ ఎజ్జి శ్రీను, రమణ, ఎంగలి ఈశ్వరరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్రోత్ హబ్‌గా అనకాపల్లి జిల్లా: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: ఉమ్మడి విశాఖ జిల్లా నుండి కొత్త జిల్లాగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. విశాఖలో జరిగిన నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనా రాయ్, రాష్ట్ర ప్రణాళికా విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాకు ఉన్న అభివృద్ధి అవకాశాలను వివరించారు. అనకాపల్లి జిల్లాలో 72 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని, 24 మండలాలతో 4002 చదరపు కి.మీ. ప్రాంతంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 17 లక్షలకు మించి నా జనాభా ఉందని తెలిపారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఫార్మా, కెమికల్ ఎస్ ఈ జెడ్, జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ, హెటిరో ఎస్ఈ జెడ్, అచ్యుతాపురంలో ఏపీ మల్టీ సెక్టార్ ఎస్ఈజెడ్ ఏపిరల్ పార్క్ బ్రాండిక్స్ ఎస్సి జెడ్ పరవాడలో ఎన్టిపిసి సింహాద్రి పదివేల పైగా రిజిస్ట్రేషన్లు గల ఎమ్మెస్ఎంఇ సెక్టార్, మరో ఐదు ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనారాయ్, రాష్ట్ర ప్రణాళిక విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ ఇతర కోస్తా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

విశాలాంధ్ర – ముంచింగిపుట్టు: పేద గిరిజన విద్యార్థులకు తన సొంత నిధులు వెచ్చించి విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ సామగ్రిని జర్రెల సర్పంచ్ బొర్గం భాగ్యవతి అందించారు. ఆమెకు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సర్పంచ్ దొర నీలకంఠం అన్నారు. సోమవారం మండల పరిధిలో గల జోలపుట్ పంచాయతీ బోండ్రుగూడ ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ బోర్గం భాగ్యవతి, ఎంపీటీసీ బి.కమల, మాకవరం సర్పంచ్ వి.గంగాధర్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని దృఢ సంకల్పంతోనే జర్రెల పంచాయతీ సర్పంచ్ భాగ్యవతి మండల పరిధిలో గల పలు పాఠశాలలో పేద విద్యార్థులకు తన సొంత నిధులు వెచ్చించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. జర్రెల సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ విద్య నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బొండ్రు గూడ పాఠశాలలో ఉపాధ్యాయుడు సీసా సురేష్ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు వి.మణి, ఎన్.సురేష్, బి.భగత్ రామ్, మోహనరావు, విద్యా కమిటీ చైర్మన్ శ్యాం, వార్డు మెంబర్లు దామోదరం, సుంద్ర, ఎన్టీవీ విద్యా వాలంటరీ కృష్ణ, ఏఎస్ఆర్‌సి విద్యా వాలంటరీ కవిత, నాగేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర – సాగర్‌నగర్: జీవీఎంసీ పరిధిలో చేపట్టిన పలు రోడ్లు, కల్వర్టు, కూడళ్ళు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయి కాంత్ వర్మ అన్నారు. సోమవారం ఆయన అధికారులతో కలసి కైలాసగిరి నుండి విశాలాక్షి నగర్, చిన్నగదిలి, బోయపాలెం కె.నగర్ పాలెం రోడ్లు, కూడళ్ళు, కల్వర్ట అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా ఆయన కైలాసగిరి కూడలి అభివృద్ధి పనులను పరిశీలించి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, కైలాసగిరి నుండి విశాలాక్షి నగర రోడ్డు, ఫుట్పాతులు, లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్య నిర్వాహక ఇంజనీరు శాంసన్ రాజును ఆదేశించారు. పెదగదిలి జంక్షన్ గ్రీన్ బెల్ట్‌లో నున్న బడ్డీలను, తోపుడు బళ్లను వెంటనే తొలగించి, ఆ పరిసరాలను పరిశుభ్రపరచాలని ఏ.ఎం.ఓ.హెచ్ కిషోర్‌కు ఆదేశించారు. అనంతరం మూడసర్లోవ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో క్లోజ్డ్ కాంపేక్టర్ సిస్టం వాహనాల ద్వారా వ్యర్థాలను తరలించే నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ మెకానికల్ కృష్ణారావును ఆదేశించారు. ఏ రోజు వ్యర్థాలను ఆరోజే తరలించే ప్రక్రియను చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్‌ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ డైరెక్టర్ ఆర్టికల్చర్ ఎం.దామోదర్ రావు, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి, బి.రాము, డిసిపి నరేందర్ రెడ్డి, ఎసిపి శాస్త్రి, ఏఎంవోహెచ్ డాక్టర్ కిషోర్ కుమార్, డిఇఇలు ప్రసాద్, వంశీ, టిపిఓ మూర్తి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అంగన్వాడీల ధర్నా

విశాలాంధ్ర – దుంబ్రిగుడ: అంగన్వాడీ కార్మికులకు వేతనాలు పెంచడంతోపాటు గ్రాడ్యుటీ, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్మికులు సోమవారం ధర్నా చేపట్టారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడి కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు కే.కొండమ్మ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పరిష్కరించడంతోపాటు తెలంగాణ కన్నా అదనంగా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. అనంతరం సమ్మె నోటీసును సీడీపీఓకు కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కే.సత్యవతి, జి.పవిత్ర, మండలంలోని అంగన్వాడీ కార్మికులు పాల్గొన్నారు.

అనంతగిరి: అంగన్వాడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ అంగన్వాడీ న్యాయపరమైన సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌లో 1000 రూపాయలు అదనంగా జీతాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇచ్చిన హామీ మరిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.కళావతి, మండల అధ్యక్షులు పి.మంజుల, కె.లక్ష్మీ, వి.సుమిత్ర, జె.శాంతి, జి.భాగ్యలక్ష్మి, జి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర – అరకులోయ: మండలంలోని ప్రముఖ పర్యాటక సందర్శిత ప్రాంతాలైన చాపరాయి జలపాతం, పద్మావతి గార్డెన్, రణజిల్లేడ జల విహారిలో సోమవారం విస్తృతంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసు మాట్లాడుతూ అరకులోయ పర్యాటక కేంద్రం కావడంతో మైదాన ప్రాంతాల నుండి పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు తరలి వస్తుంటారని, పర్యాటకుల రద్దీ పెరగనుండడంతో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్మెట్ తప్పకుండా ధరించాలని ఆయన అన్నారు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకపోతే జరిమానా తప్పదని హెచ్చరించారు.

ఇళ్ల మరమ్మత్తులకు 22 నుండి దరఖాస్తుల స్వీకరణ



విశాలాంధ్ర – సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం పంచ గ్రామాల్లోని నిర్వాసితులు తమ ఇళ్లకు చిన్న చిన్న మరమ్మతులు చేసుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం దరఖాస్తుల స్వీకరణకు సన్నాహాలు చేసినట్లు కార్యనిర్వహణాధికారి సింగల శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 22వ తేదీ నుండి సింహాచలం కొండ దిగువన శ్రీదేవి కాంప్లెక్సులోని ప్రత్యేక కౌంటర్ వద్ద దరఖాస్తులు, హామీపత్రాలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ దరఖాస్తులు www.simhacha-lam devasthanam permission for repairs.com వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ్చన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర – ఆనందపురం: స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ చంద్ర మూర్తి, సభ్యులు బానూజి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆనందపురం మండలం వైసీపీ గ్రీవెన్స్ జనరల్ సెక్రెటరీ, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను వారి చేతుల మీదగా 20వేల రూపాయలు విలువచేసే రెండు కుట్టు మిషన్లను సొంట్యం, గొంతివానిపాలెం మహిళలు లెంక నాగమణి, పట్నాల కోమలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహాయ సహకారంతో కుట్టు మిషన్లు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వార్షికోత్సవం



విశాలాంధ్ర – భీమిలి: కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ 7వ వార్షికోత్సవం ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పద్మ భూషణ్ సత్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ విచ్చేసి మాట్లాడారు. కలిగొట్ల శ్రీరామ్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భావితరాలకు మంచి సందేశమని, భవిషత్తులో ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయగలరని కొనియాడారు. కార్యక్రమంలో శ్రీరామ్, మూర్తి, భానోజీరావు, శ్రీనివాసరావు, కలిగొట్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు అడుగులకు మడుగులు ఒత్తుతుందన్నారు. విద్యుత్తు పన్నులు చెత్త పన్ను, రవాణా చార్జీలు పెంచడం తగదన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.వి పిఎస్ భాగం లక్ష్మి, నాయకులు సురేష్, సన్నీ, రాజు పాల్గొన్నారు.

డిసెంబర్ 9న లోక్ అదాలత్



విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం న్యాయస్థానముల సముదాయంలో డిసెంబర్ 9న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కె.రత్నకుమార్ తెలియజేశారు. న్యాయవాదులు, పోలీసులతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి రత్నకుమార్ మాట్లా డుతూ పడే వరకు పొట్లాడకండి, రాజీ పడేందుకు అవకాశం వున్న కేసుల్లో లోక్ అదాలత్‌లు చక్కటి పరిష్కార వేదిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రుద్రాభిషేకాలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెదగంట్యాడ నెల్లి ముక్కు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో తెల్లవారి నాలుగు గంటల నుంచి మహాశివుడు రుద్రాభిషేకములు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు సేవించారు. ఈ కార్యక్రమంలో ముదుర్తి శ్రీరామ్ మూర్తి, కనితి అప్పలరాజు, ద్వారపూడి గురునాథ్, ముదుర్తి సాంబ, కొమ్మోజి మహేష్, పొడుగు ప్రసాద్, ముద్దుర్తి అప్పలరాజు, పుట్ట కృష్ణ, ముద్దుర్తి రాము, పి కే శ్రీను, ఎం మణికంఠ, కె హరి, పి హరీష్, ద్వారపూడి సత్యం, గోర్స్ చిన్నారావు, ఎం చంటి తదితరులు పాల్గొన్నారు.

25న హిందూ విరాట్ సమ్మేళనం



విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న నిర్వహించనున్న హిందూ విరాట్ సమ్మేళనం జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం భారీ ర్యాలీ నిర్వ హించారు. సమర సత సేవా ఫౌండేషన్ కన్వీనర్ దండుపాటి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య ప్రేరక్ రేజేటి నరసింహాచార్యులు మాట్లాడుతూ హిందువుగా పుట్టినందుకు గర్వించు, హిందువుగా జీవించు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రాజు, ఆర్లి కనకారావు పాల్గొన్నారు.

రాష్ట్ర విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలి

విశాలాంధ్ర - భీమిలి: విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్లో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 60కి పైగా మరబోట్లు అగ్నికి ఆహుతయ్యాయని, ఈ ప్రమాదాన్ని రాష్ట్ర విపత్తుగా ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు కోరారు. ఫిషింగ్ హార్బర్ ఘటనపై గంటా నూకరాజు స్పందించారు. ఇలాంటి దురదృష్టకరమైన సంఘటన విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్లో ఎన్నడూ జరగలేదని వాపోయారు. ఒక్కొక్క బోటు 40 నుండి 50 లక్షల వరకు ఉంటుందని, సుమారుగా 30 కోట్ల రూపాయలు వరకు ఆస్తినష్టం వాటిల్లి ఉండవచ్చని అన్నారు.

శివాలయాల్లో పూజలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గోపాలపట్నం శివారు పెద్దిరాజుపాలెంలోని శ్రీకాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద సిద్దాబత్తుల సత్యనారాయణ ఆర్థిక సహాయంతో అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణంలోని దుర్గాలమ్మ చెట్టు వద్ద అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

క్విజ్ పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: భారత్ వికాస్ పరిషత్ ఆధ్వ ర్యంలో రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భారత్ కో జోన్ క్విజ్ పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. జూనియర్స్ విభాగంలో అజితేష్ త్రిపాఠి, గణేష్ పార్దు ప్రథమ బహుమతి సాధించారు. వీరు ఈనెల 26న జరిగే రీజనల్ స్థాయి పోటీలకు పాల్గొంటారు. అలాగే సీనియర్స్ విభాగంలో ఆర్.లలిత శరణ్య, ఇ.హర్షిత ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేతలు సీహెచ్‌వికె నరసింహారావు, సీహెచ్ విజయప్రకాష్, ప్రిన్సిపాల్ ఎంవివిఎస్ మూర్తి అభినందించారు.

ఘనంగా సత్య సాయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పీఎం పాలెం: భగవాన్ శ్రీ సత్యసాయి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని స్వామి దివ్య ఆశీస్సులతో జీవీఎంసీ ఆరువ వార్డు పరిధి పీఎం పాలెం చివరి బస్ స్టాప్ రామాలయం వద్ద గల సత్యసాయి మందిరంలో సోమవారం పురుష పారిశుద్ధ్య కార్మికులకు అమృత కలసాలు పంపిణీ చేశారు. 15 రకాల దినుసులు పీఎం పాలెం సమితి కన్వీనర్ సాయి దూత ప్రభాకర్ పర్యవేక్షణలో సీనియర్ సాయి డిఓటీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి ఆశయ సాధనకు సాయి భక్తులంతా పనిచేస్తున్నామని ఈనెల 23 వరకు బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతున్నామన్నారు.

విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు వితరణ

విశాలాంధ్ర - మాకవరపాలెం: తూటిపాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు విశాఖపట్నంలో మార్కెటింగ్ విభాగంలో పనిచేస్తున్న కొల్లి శ్రీరాం 3,500 రూపాయలు విలువ చేసే ఐడెంటిటీ కార్డులు వితరణ చేశారు. సోమవారం పాఠశాలలో ఐడెంటి కార్డులు కొల్లు శ్రీరాం నాన్నగారి చేత పంపిణీ చేయించారు. ప్రధానోపాధ్యాయులు కోసూరు రాము, ఉపాధ్యాయులు సంతోషి, లోవరాజు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

పిపి అగ్రహారంలో మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలం పిపి అగ్ర హారంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండల వైయస్సార్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వాసు మాట్లాడుతూ అర్హత ఉన్న లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతున్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం, కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు పాశపు నాగేశ్వరరావు, చిటికెల రమణ, జంగాలపల్లి మాజీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, వైయస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అండగా ఉంటాం అధైర్య పడొద్దు

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రమాదవశాత్తు ఎగసిబడిన అగ్ని కీలాల్లో చిక్కి బిడ్డ సజీవ దహనం కావడమే గాక సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి అన్నవరం గ్రామస్తులు అండగా ఉంటాం అధైర్య పడవద్దు అంటూ ఆర్థిక సహాయాన్ని అందించారు. చిన్న పూరిపాక లో నివసిస్తున్న గిరిజన కుటుంబం ప్రతి వారం అన్నవరం వారపు సంతలో పిండి వంటలు అమ్ముకుని జీవనం సాగించేవారు. సోమవారం ఉదయం ఆ పిండి వంట లకై వెలిగించిన పొయ్యి ఆ కుటుంబం పాలిట శాపమైంది. క్షణాల్లో ఎగిసి పడిన మంటలు పూరి గుడిసెతో పాటు ఏడేళ్ల బిడ్డను కూడా సజీవ దహనం చేసింది. దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయింది. గ్రామస్తులమంతా తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేసి తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు 11 వేల రూపాయల నగదును, అదే క్రమంలో బట్టలు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అండగా ఉంటామని, అధైర్య పడవద్దని మేమున్నామంటూ భరోసా ఇచ్చారు.

బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర - చింతూరు: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బాబు షూరిటీ ..భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని మండల టీడీపీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో చింతూరు ఎస్టి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ఉమ్మడి పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇళ్ళ చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఓ. నరసింహారావు, సీనియర్ నాయకులు నూక చారి, యూనిట్ ఇంచార్జ్ పొదిలి రామా రావు, సురేష్ కుమార్, చౌదరి, సాల్మన్ రాజు, జనసేన మం డల అధ్యక్షులు మడివి రాజు, పయ్యావుల నాగేశ్వరరావు, తీగ ల రవి, మీడియం రవణమ్మ, అభి కన్నారావు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాద బాధితులకు సహాయం చేయండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ హార్బర్ అగ్నిప్రమాద బాధితులను ఆదుకునేందుకు బీజేపీ ఎంపీ జీవీఎల్ చేసిన ప్రయత్నాలకు సత్ఫలితాలను ఇస్తుంది. కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాల తో బిజెపి ఎంపీ జీవీఎల్ చర్చించిన వెంటనే, కేంద్ర మంత్రి ఆదేశానుసారం విశాఖ అగ్నిప్రమాదంపై కేంద్ర మత్స్యశాఖ అధికారులు విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపారు. వారిని నివేదిక కోరి బాధితులకు అందించాల్సిన అన్ని సహాయాల గురించి తదనుగుణంగా ఇప్పటికే ఘటనపై విచారణకు కేంద్రమంత్రి ఆదేశించారని జీవీఎల్ తెలియజేశారు. మంగళవారం జీవీఎల్ ను ఫిషింగ్ హార్బర్ లో సంఘటనా స్థలాన్ని సందర్శించి అక్కడి క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టం, ఇతర పరిస్థితులను తనకు నివేది ంచాలని, జీవనోపాధి కోల్పోయిన బోటు యజమానులు, మ త్స్యకార కుటుంబాల సమస్యలను తన దృష్టికి తీసుకు రా వాలని కేంద్ర మంత్రి జీవీఎల్ నరసింహారావును కోరారు.

అపర్ణ గ్రీన్‌స్కేప్స్‌ను ఆవిష్కరించిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్

విశాలాంధ్ర- విశాఖ సిటీ: దక్షిణ భారతదేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదులోని కొంపల్లిలో ఉన్న తమ అల్ట్రా-లగ్జరీ రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ అపర్ణ గ్రీన్‌స్కేప్స్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన గేటెడ్ కమ్యూనిటీ 13 ప్లస్ ఎకరాల విస్తీర్ణంలో ఉంది, 768 ప్రీమియం అపార్ట్‌మెంట్లు 3, 4 మరియు 5 బీ హెచ్ కే విశాలమైన లేఅవుట్‌లతో 3356 చదరపు అడుగులు. నుండి 5100 చదరపు అడుగులు విస్తీర్ణం లో ఉంటాయని అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఎస్ రెడ్డి వివరాలు వెల్లడించారు.

తెరచాటున అక్రమ నిర్మాణాలు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండల కేంద్రం దుంబ్రిగుడలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. తెరవెనుక ప్లాస్టిక్ కవర్లను ఏర్పాటు చేసి శాశ్వత గృహాలు, షాపులను గిరిజనేతరులు నిర్మించుకుంటున్నారు. 1/70 భూ బదలాయింపు చట్టానికి విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ఓ గిరిజ నేతరుడు అక్రమంగా దుకాణాలు నిర్మిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టి నిలుపుదల చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. గిరిజన చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే గిరిజనేతరులకు ప్రోత్సహిస్తుండడంపై స్థానిక మండల కేంద్రం వాసులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత అవసరాల కో సం, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికా రులు స్పందించి గిరిజనేతరులు ప్రస్తుతం అక్రమ నిర్మాణం కోసం స్థానికులు కోరుతున్నారు. స్థానిక పోతంగి పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా అక్రమంగా నిర్మాణం చేపడుతున్న కట్టడాలపై ఇప్పటికీ ఫిర్యాదు రాలేదన్నారు.

జిల్లాలో 1,125 గ్రామ సచివాలయాలు, ఆర్‌బికే, వెల్‌నెస్ సెంటర్ల భవనాలు నిర్మాణం

పంచాయతీ రాజ్ ఎస్ఈ వీరం నాయుడు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జిల్లాలో 1,125 గ్రామ సచివాలయాలు, ఆర్‌బికే, వెల్‌నెస్ సెంటర్ల భవనాలు నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఎస్ఈ వీరం నాయుడు తెలిపారు. పట్టణంలోని అతిథి గృహంలో భవన నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లాలో పాయకరావుపేట, రోలుగుంట, రాంబిల్లి, బుచ్చయ్యపేట, నాతవరం మండలాలు నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 442 గ్రామ సచివాలయాలకు 320 పూర్తి అయ్యాయని, 362 ఆర్‌బికె సెంటర్లకు 196 పూర్తి అయ్యాయని, 321 వెల్‌నెస్ సెంటర్లకు 117 పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలినవన్ని వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. నిర్మాణాల్లో ఉపయోగిస్తున్న మెటీరియల్ ప్రభుత్వ ధరలకు, మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసం ఉంటుందని మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొంతం నరేష్ (దివాణం) అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. చేసిన పనులకు సక్రమంగా బిల్లులు ఇవ్వడం లేదని తెలిపారు.

దీనిపై ఎస్ఈ మాట్లాడుతూ ఇనుము ధరల్లో వ్యత్యాసాలు ఉంటే అధికారులతో సంతకాలు చేయించి తమకు పంపాలన్నారు. సిమ్మెంటు ఒక లారీ లోడు తెచ్చుకుంటే ప్రభుత్వ ధరలకు వస్తాయని తెలిపారు. వారం రోజులకు ఒకసారి బిల్లులు పెట్టాలని సిబ్బందికి గతంలోనే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో డీపీఓ ఆర్.శిరీషారాణి, ఈఈ నగేష్‌బాబు, డిఈ వై.హరి, ఎంపిడిఓ సాంబశివరావు, ఈఓపీఆర్‌డి చంద్ర శేఖర్, ఏఈ కచేరి తదితరులు పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరుల దేవాలయానికి వెండి నాగాభరణం బహుకరణ

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలోని ప్రఖ్యాతి గాంచిన స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో చరిత్ర ప్రసిద్ధి పొందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ గంగ సమేత శ్రీ గౌరీ పరమేశ్వరుల దేవాలయానికి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు 10 కేజీల వెండి నాగాభరణాన్ని సోమవారం అందజేశారు. కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అందజేసిన వెండి నాగాభరణానికి వారి దంపతులచే వేద పండితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గూనూరు వెంకట సత్య నారాయణ చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వేద పండితులు ధవళ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు, కొడమంచిలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై హర్షం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ అయిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు సోమవారం హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఆ పార్టీ అరకు పార్లమెంట్ కోశాధికారి వి.నాగేశ్వరరావు, స్థానిక టిడిపి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కావాలని వైసిపి పార్టీ కక్ష సాధింపు కోసం ఎటువంటి తప్పు చేయకపోయినా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి రాష్ట్ర ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని చెప్పారు.

అలాగే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 22న మండలంలోని కించుమండ నుంచి అరకులోయ వరకు 1500ల బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, టీఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.స్వామి, ఎస్టీ సెల్ అరకు పార్లమెంట్ కోశాధికారి కే.సుబ్బారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కే భాస్కరరావు, మాజీ ఎంపీపీ దన్ని రావు, ఎం.సింహాద్రి, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం

విశాలాంధ్ర - రాంబిల్లి: భారత మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి వీరనారీమణి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా యలమంచిలి నియోజకవర్గంలో కోఆర్డినేటర్ సభ్యులైన సుందరపు ఈశ్వరరావు, రావి రామ సత్యంల ఆధ్వర్యంలో ఆదివారం పలువురు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ పరిస్థితి క్లిష్టంగా ఉందని ముఖ్యంగా ఆర్థిక పరిపుష్టత లేకుండా నిర్వీర్యం అయిందన్నారు. నియోజక వర్గంలో పలు రోడ్లకి గుంతలు ఏర్పడ్డాయని, ప్రస్తుత అధికార పార్టీ నాయకులు తక్షణమే గుంతలు పూడ్చి, వాహన ప్రమాదాలను, ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని నియోజకవర్గ కోఆర్డినేటర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక ఆర్థిక స్థితులను బట్టి కుల గణన

జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: కుటుంబాల సామాజిక ఆర్థిక స్థితిగతులను బట్టి కుల గణన నిర్వహించ వలసి ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి కుల గణన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. ఆర్థిక అభివృద్ధి అణగారిన వ్యక్తుల, అనుసరిస్తున్న వృత్తులు లను బట్టి వారి సమస్యలను తెరపైకి తీసుకురావడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. నిజమైన అర్హత కలిగి ఉండి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరివారికి లబ్ధి చేకూర్చడానికి న్యాయాన్ని అందరికీ వర్తింపజేయాలని సదుద్దేశంతో ప్రభుత్వం కుల గణనను చేస్తున్నట్లు చెప్పారు. ముందుగా తాసిల్దార్ ఎంపీడీవోలు మండలంలో విస్తృతంగా పర్యటించాలన్నారు. మంగళవారం మండలస్థాయి బుధ వారం గ్రామస్థాయి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంతకుముందు బీసీ సంక్షేమ శాఖ డిడి కే రాజేశ్వరి ప్రారంభో ఉపన్యాసం ఇస్తూ కుల గణన సర్వే నిర్వహణపై ప్రభుత్వం విడుదల చేసిన విధి విధానాలను తాసిల్దార్లు ఎంపీడీవోలు పూర్తిగా చేసుకోవాలన్నారు. అనంతరం డ్రామా పీడీ ఈ. సందీప్ సర్వే నిర్వహణపై విధివిధానాలపై తెలియజేస్తూ ప్రస్తుతం జారీ చేస్తున్న బీసీ కుల ధ్రువపత్రాలపై ఈ సర్వే ప్రభావం ఉండదని అందరికీ తెలియజేయాలా అన్నారు. ఆయా కులాల పరిస్థితులను బట్టి వారి అభివృద్ధికి చేపట్టవలసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపొందించేందుకు మాత్రమేనని చెప్పారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దగ్గరి పోలికలు ఉన్న సామాజిక వర్గాలను ఉదహరిస్తూ రాష్ట్రంలో ఉన్న వివిధ సామాజిక వర్గాలు, కులాలను గూర్చి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి, జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సామాజిక బస్సు యాత్ర తాత్కాలికంగా వాయిదా

విశాలాంధ్ర - అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే హుకుంపేట మండలంలో ఈనెల 30వ తేదీన జరగాల్సిన వైసిపి సామాజిక బస్సుయాత్ర అనివార్య కారణాల వలన తాత్కాలికంగా వాయిదా పడినట్లు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి సామాజిక బస్సు యాత్ర అనివార్య కారణాల వలన వాయిదా పడింది అన్నారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేదో త్వరలోనే తెలియపరుస్తామనీ ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ తెలిపారు. అలాగే నేడు అరకులోయలో వైసీపీ నాయకులతో జరగాల్సిన వైసిపి ఉత్తరాంధ్ర ఇంచార్జి వైవి సుబ్బారెడ్డి సమావేశం కూడా తాత్కాలికంగా వాయిదా పడినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, టెలికాం అడ్వైజర్ శెట్టి వెంకటరావు, వైసిపి నాయకులు ముక్కి సాంబ, పాంగి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న సేనాపతి

విశాలాంధ్ర - పెందుర్తి: కార్తీకమాసం తొలిసోమవారం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామునుండే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. జీవిఎంసీ 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు దంపతులు శ్రమశక్తినగర్‌లో గల శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మంగయ్య నాయుడుతో పాటు స్థానిక ప్రముఖులు శంకరప్రసాద్, చిన్నాజీ, అప్పలరాజు, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో జడ్పీ హెచ్. స్కూల్ చైర్మన్ బేతిరెడ్డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పుట్టినరోజు వేడుకలు జడ్పీహెచ్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేకి చదువు నేర్పిన ఉపాధ్యాయులు చిటికెల ఆనందరావు, శంకర్ మాస్టారు చేతుల మీదుగా ఎమ్మెల్యే పుట్టినరోజు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, వార్డు వాలంటీర్లు, గృహ సారథులు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆనందపురం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలో పలు గ్రామాలలో మంగళవాం 33/11 కే వి లైన్ మెయింటెనెన్స్ కొరకు మంగళవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేష్‌కుమార్ తెలిపారు. వేములవలస, ఆనందపురం, యల్.వి.పాలెం ఎస్.సీ.కాలనీ, పెద్దిపాలెం, పల్లిపేట మచ్చవాని పాలెం బీ.పీ.కల్లాలు పొడుగుపాలెం చందక, గొట్టిపల్లి వెంకటాపురం జగన్నాధాపురం తదితర ప్రాంతాలలో సరఫరా ఉండదన్నారు.

అప్పలనాయుడు కుటుంబానికి జనసైనికుల అర్థిక సాయం

విశాలాంధ్ర - దేవరాపల్లి: వాకపల్లి గ్రామానికి చెందినటువంటి జన సైనికుడు పెంటకోట అప్పలనాయుడు ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల నియోజకవర్గ జనసైనికులు అంతా కలిసి అప్పలనాయుడు కుటుంబానికి అండగా జనసైనికుల సహకారంతో జీవి మూర్తి ఆధ్వర్యంలో 70 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, గుమ్మడి శ్రీరామ్, ముర్రు ఈశ్వర్, జి.వి మూర్తి, గుమ్మడి సంతోష్, మజ్జి కృష్ణ, సూరిబాబు, అంజి బాబు, హేమంత్, కాశి, గణేష్, శ్రీను, శివ మాడుగుల నియోజకవర్గ జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.

ఈనో చూవీ బైట్స్ విడుదల

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ఈనో హేలియన్ (గతంలో గ్లాక్సో స్మిత్లైన్ కన్స్యూమర్ హెల్త్కేర్) సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్, ఇప్పుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్, 'ఈనో చూవబుల్ బైట్స్'ను 1.టాంగీ లెమన్ 2.జెస్టీ ఆరెంజ్ రెండు రుచులలో విడుదల చేస్తునట్లు ప్రకటించింది. ఐదు దశాబ్దాలకు పైగా, ఈనో లక్షలాది మందికి నమ్మకంగ ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తూ వచ్చింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలి- బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఒక ఆవిష్కరణ. ఇప్పుడు విమానాశ్రయం, బస్/ రైల్వే స్టేషన్, రెస్టారెంట్లు లేదా మాల్స్ ఇలా ఎక్కడ ఎసిడిటీ సమస్య ఎదురైనా ఈ కొత్త రుచికరమైన చూవబుల్ బైట్స్ను నమలండి. ఈనో ద్వారా విశ్వసనీయమైన వేగాన్ని, సమర్థవంతమైన ఉపశమనాన్ని పొందండి.

1012వ రోజుకు ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 1012వ రోజు రిలే దీక్షల్లో ట్రాఫిక్, ఆర్.ఇ.డి కనస్ట్రక్షన్ విభాగాలు పాల్గొన్నాయి. పోరాట కమిటీ సభ్యులు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాంట్ పరిరక్షణకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. ఈ ప్రాంత ప్రజలు కార్మికుల పట్ల రాజకీయ పార్టీల వివక్షత మానాలన్నారు. ఈ కార్యక్రమంలో విభాగం ప్రతినిధులు కారు రమణ, బొడ్డు రమణ, ఎస్.శ్రీనివాస్, ఎస్-ఎస్ రెడ్డి, కుసుమ శ్రీను, పాపారావు, కే సంతోష్, డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దిక్కుతోచని స్థితిలో మత్స్యకారులు

ప్రాణాలు ఫణంగా పెట్టి జీవన పయనం
చేపల వేటకు వెళితేనే గాని పూట గడవదు
పేరుకే మత్స్యశాఖ – ప్రయోజనం శూన్యం
నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

విశాలాంధ్ర – అచ్యుతాపురం: ఉవ్వెత్తిన ఎగిసిపడే అలలను చూస్తే ఎవరికైనా భయమేస్తుంది. కానీ వారికి అలలు దాటితేనే కడుపునిండేది. వేటాడే సమయంలో జరగరానిది జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే. సముద్రంలోకి వేటకు వెళ్ళిన వారు తిరిగి వస్తారన్న గ్యారెంటీ లేని జీవనం సాగించే శ్రామికులే మత్స్యకారులు. కోట్లాదిమంది ప్రజలకు పౌష్టికాహారం అందిస్తున్న మత్స్యకారులు నేడు కష్టాల వలలో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో విలవిలాడుతున్నారు. సముద్రతీరం కాలుష్య కోరల్లో చిక్కుకోవడంతో చేపల వేట లేక, తినడానికి తిండి లేక అర్ధాకలితో అలమటిస్తూ దుర్భర జీవనం గడుపుతున్నారు. భయంకర సముద్ర కెరటాల నుండి తప్పించుకుంటూ వేట సాగించే మత్స్యకారులకు నిరాశ మిగులుతున్నది. తెల్లారింది మొదలు పొద్దుపోయేదాకా వేట సాగించిన వలలో చేపలు చిక్కడం లేదు. ప్రభుత్వాలు మారుతున్న మత్స్యకారుల తలరాతలు మారడం లేదు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫిషరీస్ సొసైటీలు దిష్టిబొమ్మలాగే మిగిలిపోయాయి. మమ్మల్ని ఎస్టీలుగా గుర్తించి మా బ్రతుకులు మార్చండి మహాప్రభో అంటూ ప్రభుత్వాలు చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడే లేదు. జిల్లాలో అతిపెద్ద మత్స్యకార గ్రామమైన పూడిమడకలో పది సంవత్సరాల క్రితం వరకు తమ పిల్లలతో మత్స్యసంపదపై ఆధారపడి జీవనాన్ని ఆనందంగా గడిపేవారు . గంగపుత్రులు వేటాడి తెచ్చిన చేపలతో పూడిమడక సముద్రతీరం కలకలాడుతూ ఉండేది . అయితే ఈ ప్రాంతంలో సెజ్ రాకతో పరిశ్రమల పైప్ లైన్ నుండి తీరంలో విడుదలవుతున్న విషపూరిత రసాయన వ్యర్థ జలాలు వలన మత్స్యసంపద పూర్తిగా కనుమరుగైపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. వలస వెళ్లి సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు అలల ఉధృతితో పడవ బోల్తాపడి చోడిపల్లి దేవుడు, చోడిపల్లి తాతయ్య గల్లంతై వారి ప్రాణాలు కడలిలో కలిసిపోయాయి. ఇప్పటికి వారి కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందరని పరిస్థితి. 12 సంవత్సరాల క్రితం పూడిమడక గ్రామంలో డీజిల్ బంకు ఏర్పాటు చేశారు. సబ్సిడీ కల్పిస్తారని నాణ్యమైన డీజిల్ అందుతుందని ఆశతో ఉన్న మత్స్యకారులకు నిరాశే ఎదురైంది. ఏపీఐఐసి ప్యాకేజీ చాలా మందికి ఇప్పటివరకు అందక, అధికారుల చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం కనిపించడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర – కశింకోట: తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ లెగిసెట్టి భవాని గణేష్ , అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి.గ్రేసీ, అంబేద్కర్ గురుకుల పాఠశాల గ్రంథాలయ అధికారిని ఎం.భారతి ,గాయత్రి స్కూలు ప్రిన్సిపల్ వై. నగేష్ ,భార్గవి విద్యా మందిర్ కరస్పండు డి.రవి , చిన్ని భాస్కర్ రావు ,శభా అధ్యక్షులు కె మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు. వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు అందరూ బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులు అందరూ గ్రంథాలయాధికారిని కె. జగన్నాథం సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి కె.జగన్నాథం ఆధ్వర్యంలో జరిగింది.

పాయకరావుపేట: గత వారంరోజులుగా పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఈసందర్భంగా ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వారం రోజులపాటు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన తోట నగేష్, సీఐ పి.అప్పలరాజు, వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎంఈఓ-2 రమేష్ తదితరులు బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌వివిఎస్ మూర్తి, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు, ఆర్‌వి రత్నం, తేజోమూర్తుల వెంకటేశ్వర్లు, ఎన్.సీతారామయ్య, అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: ఆనందపురం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చందక లక్ష్మి మాట్లడుతూ ఒక మంచి పుస్తకము 10మంది మంచి స్నేహితులతో సమానమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలు లో గెలుపొందిన 40 మంది కి సర్టిఫికేట్లు, బహుమతులు అందజేసారు. లైబ్రేరియన్ బివిఎస్ అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందక లక్ష్మి, ఉపసర్పంచ్ బంటుబిల్లి రమణమ్మ, వైయస్సార్సీపి నాయకులు చందక సూరిబాబు, స్థానిక హైస్కూల్ కమిటీ చైర్మన్ చందక అప్పల నాయుడు, పంచాయతీ కార్యదర్శ రామమూర్తి, కొట్యాడ రెడ్డి బాబు, కొట్యాడ సత్యమూర్తి , పోస్టుమాస్టర్ హరికృష్ణ, హైస్కూల్ టీచర్ ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆదిత్య డిగ్రీ కతాశాల ప్రిన్సిపీల్ కె. మురళి మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ డా ఎస్.ఆర్.రంగనాధన్ చిత్ర పటానికి పూలమాలను వేసి గ్రంథాలయ వారోత్సవాలను కతాశాల ప్రిన్సిపల్ కె. మురళి మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా



నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రసంశా పత్రాలను అందించినట్లు లైబ్రేరియన్ ఐ.నారాయణరావు తెలిపారు. కార్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డా ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు పాల్గొన్నారు.

పెందుర్తి: ఈనెల 14 నుండి నిర్వహిస్తున్న 56వ గ్రంథాలయ వారోత్సవాలు పెందుర్తి శాఖ గ్రంథాలయంలో సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశమునకు ఎనిమిదవ గ్రేటర్ జోనల్ మున్సిపల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించుచున్న గ్రంథాలయ అధికారి బి.సూర్యకళ, గ్రంథాలయ శాఖ విశ్రాంత ఉద్యోగులు వి పైడిరాజు, పి మల్లేశ్వరరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు అయిన వైస్ ప్రెసిడెంట్ పథకం శెట్టి భూలోకరావు, ఆదారి రామకృష్ణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ: గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయమని మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఆంధ్రప్రదేశ్ రూరల్ జిల్లా అధ్యక్షురాలు కే.కృష్ణకుమారి చెప్పారు. మండల కేంద్రంలో గల గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి వివిధ రకాల పుస్తకాలు ఉన్నాయని వాటిని విద్యార్థిని విద్యార్థులు రోజువారీగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎస్.రాము, సభ్యులు కిరణ్, పల్లవి, గ్రంథాలయ శాఖ అధికారిణి సునీత తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ గ్రంథాలయాలను యువత వినియోగించుకోవాలని రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నందవరపు సోములు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గోపాలపట్నం గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో

నందవరపు సోములు ప్రసంగిస్తూ గ్రంథాలయాలను నేటి యువత వినియోగించుకోవడంలో శ్రద్ధ చూపాలని అన్నారు. 98వ వార్డ్ అడవివరం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి నరసింహం ఆధ్వర్యంలో ఓ మంచి పుస్తకం పదిమంది స్నేహితులతో సమానం అని పలువురు వక్తలు అన్నారు.

చీడికాడ: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గ్రంథాలయా ధికారిణి యంయస్‌యల్ జోగేశ్వరి ఆధ్వర్యంలో

సోమవారం నిర్వహించారు. ఈ వారోత్సవాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై రామారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ పిఈటి మల్లేశ్వరి, సబ్ పోస్ట్ మాస్టారు పి అనూష, ఉపాధ్యాయుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ఎంత పెరిగినా గానీ ఇప్పటికీ పుస్తకం తాలూకు ప్రాధాన్యత ఏమాత్రం తగ్గ లేదని నర్సీపట్నం మండల రెవెన్యూ అధికారి సిహెచ్ అన్నాజీ రావు అన్నారు. నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో జరిగిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాధారణ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న నేను గ్రంథాలయాన్ని గ్రంథాలయంలో గల పుస్తకాలను ఉపయోగించుకొని ఈ స్థాయికి ఎదిగానన్నారు. చదివే అలవాటును పెంచడం కోసం ప్రభుత్వం ఆదేశాలకు లోబడి లైబ్రేరియన్ దమయంతి, ఇతర సిబ్బంది చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. తలుపులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు వెలగా నారాయణరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్రాంత లైబ్రేరియన్ జి.మురళీకృష్ణ, ఉపాధ్యాయులు యం.రాఘవకుమారి, సిహెచ్.బాబురావు, శ్రీనివాసరావు, లైబ్రేరియన్ కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీఆర్టీఎస్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

జిల్లా కలెక్టరు డా. ఏ .మల్లిఖార్జన

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: సింహాచలం బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన బాధితులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టరు డా. ఏ .మల్లిఖార్జన అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్ల కలెక్టరు డా. ఏ .మల్లిఖార్జన, జివియంసి కమిషనర్ సియం సాయికాంత్ వర్మ, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావులతో కలసి సమావేశం ఎర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో నష్టపోయిన కుటుంబాలకు పూర్తి పరిహారం చెల్లిరడంతో పాటు టిడిఆర్ (బదిలీ చేయతగిన అభివృద్ధి హక్కులు) ఇవ్వడానికి అంగీకారం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అడవివరం సచివాలం నందు నేటి నుండి నవంబరు 30వ తేది వరకు ప్రతి రోజు ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన బాధితుల నివిత్తం గ్రీవియన్స్ సెల్ ఏర్పాటు చేసామని తెలిపారు. మొత్తం 276 మంది బాదితులను గుర్తించడం జరిగిందని, వారిలో 125 మందికి నష్టపరిహారం చెల్లించం జరిగిందన్నారు. మరో 151 మందికి డిశంబరు1వ తేది నాటికి చెల్లించడం జరుగుతుందన్నారు.

అదే విధంగా బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో 346 ఆస్తులు గుర్తించడం జరిగిందని, వాటిలో 55 టిడిఆర్ చెల్లించడం జరిగిందన్నారు. మరో 291 ఆస్తులకు టిడిఆర్ ఆమోదించవలసి వుందన్నారు. భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం కోర్టులో వున్న విషయాలను మినహాయించి విస్తరణ లో సగం ఇల్లు కోల్పోయిన కుటుంబాలు ఇళ్ల మరమ్మత్తు పునర్నిర్మాణం కి అనుమతించడం జరుగుతుందన్నారు. పూర్తిగా ఇళ్లు కోల్పోయిన వారికి జగనన్న ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీసీపీ సురేష్, బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణ బాధితులు పాల్గొన్నారు.

స్పందన సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-రంపచోడవరం: ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరము ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే రంపచోడవరం సబ్ కలెక్టర్. శుభం బన్సల్ ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవారం సుమారు 71 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.ఎస్ శాస్త్రి, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై ఈఓ సమావేశం

విశాలాంధ్ర – సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి వైకుంఠ ఏకాదశి (ఉత్తర ద్వార దర్శనం) రానున్న డిశంబర్ 23వ తేదీన జరుగనున్న ఏర్పాట్లపై కార్య నిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, డిఈఓ సుజాత దేవస్థానం వివిధ విభాగాల అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఉత్సవానికి సంబంధించి విభాగాల వారిగా చెయ్యాల్సిన పనులను అధికారులనడిగి తెలుసుకున్నారు. గతంలో ఉత్సవం జరిగిన తీరును అధికారులు ఈవోకి వివరించారు. దేవాలయం, ఉత్సవమండపం అలంకరణలకు సంబంధించి ప్రత్యేకశ్రద్ధ తీసికోవాలని ఈవో చెప్పారు.

అలంకరణల కోసం దాతలను ఆశ్రయించడం జరిగిందని వారు స్పందించకపోవడంతో దేవస్థానమే బిల్లులు చెల్లించాల్సి వచ్చిందని అధికారులు గత అనుభవాలను ఈవో దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ, ఉత్తర ద్వార మండపం అలంకరణలకు అంచనాలు తయారుచేయాలని అవకాశాన్ని బట్టి దాతల సహాయం తీసుకుందామని ఈవో అధికారులకు సూచించారు. సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు డాక్టర్ టీపీ.రాజగోపాల్, ఎస్.డి.సి రామలక్ష్మి, ఏఈవోలు రమణమూర్తి, నరసింహరాజు, సూర్యభ్రమరాంబ, ఇంచార్జ్ ఏ.ఈఓ పాలూరి నరసింగరావు, ఇంజినీర్లు శ్రీనివాసరాజు, రాంబాబు, నాగేశ్వరరావు, రామరాజు (హరి), బంగార్రాజు, రవిరాజు, సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల హర్షం

విశాలాంధ్ర – పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కు బెయిల్ మంజూరు పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, పల్లా విలియం కేరి, ఉరుకుట్ల వెంకటరమణ, బత్తిన అచ్చిరాజు, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, రాజాన ఆది, చిరుకూరి పేర్రాజు, గంపల చినరాజు, ముంజులూరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: నారా చంద్రబాబు నాయుడుకి బెయిల్ మంజూరు అయిన ఆనందంలో పెద గంట్యాడ తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి మాట్లాడుతూ దేశ రాజకీయాలలో ఉద్దండుడిగా నిలిచిన ఒక వ్యక్తిని రాజకీయ కక్షలతో రెండు నెలలు జైలు పాలు చేసి రాక్షస ఆనందం పొందిన వారికి 2024 లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెద్దాడ సోము నాయుడు,శ్రీమూసిరి శ్రీనివాస రావు,, అండి బోయిన రాము నాయుడు, మొల్లి శ్రీనివాస రావు, నంబారు సింహాద్రి, ఉరుకుటి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, టేకేటి అప్పారావు, టేకేటి పెంటయ్య మొల్లి అప్పారావు,, మొల్లి సోము నాయుడు సుదమళ్ళ ప్రసాద్,కాకినాడ అప్పల రాజు, కణితి సన్యాస్సమ్మ, సరోజిని, బొంగు రాజు,ఉరుకుటి వెంకటరావు దొమ్మేటి అప్పారావు,దొమ్మేటి పెరుమాళ్, బస అప్పల రెడ్డి, నామాల శ్రీకాంత్, ముద్దుర్తి సాంబ శివ రావు, ఓనుము అప్పల రాజు, యెల్లంకీ రమణ,మొల్లి అక్తర్, కడవల రమణ, నూక రాజు,పెదపూడి అప్పల స్వామి దొమ్మేటి సోము నాయుడు, బత్తిన పెంటయ్య సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షిస్తాం: సిపి

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో సోమవారం తెల్లవారుజామున ఫిషింగ్ హార్బర్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదాన్ని ముందుగా గుర్తించి, అగ్ని ప్రమాదంలో మరింత ఆస్తి నష్టం జరగకుండా విధులు నిర్వహించిన సిబ్బందిని అభినందించి, రివార్డులు నగర పోలీసు కమిషనర్ డా. ఏ.రవి శంకర్ అందజేశారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ బీట్‌గా గస్తీ తిరుగుతున్న హెడ్ కానిస్టేబుల్ జీ.నాగేంద్ర కుమార్, కానిస్టేబుల్ వి.జి.జి.బీ.రామ కృష్ణలు ఫిషింగ్ హార్బర్ వద్దకు గస్తీ తిరుగుతూ అక్కడ పొగలు రావడం గమనించి, దగ్గరకు వెళ్ళి చూడగా ఒక బోట్ నందు మంటలు రావడం గమనించి తక్షణమే సమాచారాన్ని పోలీస్ కంట్రోల్ రూంకు తెలియపరచగా, కంట్రోల్ రూమ్ నందు విధులలో ఉన్న ఎస్.ఐ ఆర్.ఎ.కొండ ఐదు ఫైర్ ఇంజన్లకు సమాచారం తెలిపి ఘటనా స్థలానికి వెంటనే పంపడం జరిగిందన్నారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని సీపీ సోమవారం క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరు ప్రాథమికముగా తెలుసుకున్నారు, అగ్ని ప్రమాదం పై సమగ్ర విచారణ కొరకూ రెవెన్యూ, ఫైర్ సర్వీసెస్, ఫిషరీస్, ఫోరెన్సిక్,పోలీస్ శాఖల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. క్రైమ్, టాస్క్ ఫోర్స్, సి.సి.ఎస్ లతో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసి, ప్రమాదంపై అనుమానితులను అదుపులోనికి తీసుకొని విచారణ చేపట్టడం జరుగుతుంది. ఏక్సిడెంటల్ ఫైర్ గా క్రైమ్.నం.186/2023 తో కేసు నమోదు చేసి, దర్యాప్తు అధికారిగా ఎసిపి హార్బర్ విచారణ అధికారిగా నియమించారు.

ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో అమెజాన్ ఇండియా అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర – విశాఖ సిటీ: అమెజాన్ ఇండియా తన వినూత్నమైన కార్యక్రమం అమెజాన్ ఉమెన్ ఆఫ్ ది వరల్డ్ ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ వినూత్న కార్యక్రమం సాంకేతిక పరిశ్రమలో అభివృద్ధి చెందుతూ రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలతో భారతదేశం వ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరిన విద్యార్థినులకు సాధికారత కల్పిస్తూ, సన్నద్ధం చేసేందుకు అనువుగా రూపొందించారు. సహకారానికి సంబంధించిన ఒప్పందంపై అమెజాన్‌లోని స్టూడెంట్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ సుమన్ యాదవ్, భారత ప్రభుత్వ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ టి.జి.సీతారాం సంతకం చేశారు.

జగన్ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తా

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు అక్రమంగా ఓట్ల తొలగింపు ప్రక్రియకు పూనుకున్నారని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు ను సోమవారం కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫారం 7 ప్రమేయం లేకుండానే గరుడ అనే యాప్ ద్వారా తమకు వ్యతిరేకంగా ఉండేవారిని గుర్తించి వారి ఓట్లను తొలగిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధిగా రాజ్యాంగానికి లోబడి పని చేయాల్సిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మరో వైపు అధికారులు రాజ్యాంగాన్ని హేళన చేస్తున్నారన్నారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పొందూరులో కలుసుకున్నారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు అక్రమంగా కొనసాగుతోందని.. తనతోపాటు తల్లిదండ్రుల ఓట్లు కూడా గల్లంతు అయ్యాయన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు రిషి కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర – నర్సీపట్నం: స్థానిక రిషి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జి. పుష్పలత ఈనెల 15,16,17 తేదీల్లో గుంటూరులో జరిగిన ఎస్ జి ఎఫ్ టి 67వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ ఆటల పోటీల్లో మొత్తం ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ కోన సతీష్, డైరెక్టర్ నాయుడు ఇతర అధ్యా పకులంతా కలిసి విద్యార్థిని అభినందించారు. డిసెంబర్లో చత్తీస్గఢ్లో జరిగే జాతీయ జాతీయ స్థాయి పోటీలలో ఈమె పాల్గొనున్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో జిల్లా ఎస్పీ పర్యటన

విశాలాంధ్ర – జీకేవీధి: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన దుప్పులవాడ పంచాయతీ గొర్లవలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పర్యటించారు. ఈ సందర్భంగా గొర్ల గ్రామంలో పోలీసుల సహకారంతో మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అమృతధార మంచినీటి పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టుల కార్యకలాపాలకు గంజాయి సాగుకు దూరంగా ఉన్నప్పుడే గిరిజన గ్రామాలు అభివఅద్ధి చెందుతాయని ఆయన అన్నారు. గొర్లవ గ్రామం గిరిజనులు మావోయిస్టుల కార్యకలాపాలకు గంజాయి సాగుకు దూరంగా ఉన్నారు కాబట్టే ఈ గ్రామానికి తమ ద్వారా మంచినీటి పథకం, సెల్ టవర్ ఏర్పాటు, దుప్పులవాడ గొర్లవ వరకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి సిఐ అశోక్‌కుమార్, జీకేవీధి ఎస్సై అప్పలసూరి, సీలేరు ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

కేజె.పురంలో గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర – వి. మాడుగుల: మాడుగుల మండలం కేజె.పురం గ్రంధాలయంలో56వ గ్రంధాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారి వి.శృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొత్తపల్లి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జామి రమణ, కాంట్రాక్టర్ కన్నారావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అప్పలనాయుడు, వార్డు మెంబర్ శంకర్, సిబ్బంది అప్పలనర్స, అప్పారావు పాల్గొన్నారు.

శత శాతం పరిహారం అందించాలి

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో పెద్ద ఎత్తున ప్రమాదం జరిగితే ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం విచారకరమని, శాంతి భద్రతల విశాఖలో క్షీణించాయని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మాజీ మంత్రులు బండారు సత్యనారాయణమూర్తి, కొండ్రు మురళి, ఎమ్మెల్సీ చిరంజీవి, నేతలు పల్లా శ్రీనివాస్, గండి బాబ్జి , కోరాడ రాజబాబు తోపాటు నేతలు, కార్యకర్తలు ఫిషింగ్ హార్బర్ ను సందర్శించి బాధితులకు అండగా నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు 100 శాతం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధితులకు రావాల్సిన నష్టపరిహారంపై అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు.